చిన్నారి ఆపరేషన్‌కు సాయం చేయండి..

అపన్నహస్తం కోసం బాలుడి తల్లిదండ్రుల విజ్ఞప్తి

చికిత్స పొందుతున్న బాబు

రఘునాథపల్లి, జూలై 31: పసిప్రాయంలోనే గుండెకు రంధ్రంతోపాటు శ్వాసకోశ, ఆహారనాళాలు కలిసిపోయి జన్మించిన బాలుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడాలంటే పెద్ద మొత్తంలో డబ్బులు కావాలని వైద్యులు చెప్పడంతో అపన్నహస్తం కోసం బాధితుడి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని మండెలగూడేనికి చెందిన కొత్తపల్లి బాబు-కల్యాణి దంపతులకు ఈ నెల 25న బాలుడు జన్మించగా, పుట్టుకతోనే శ్వాసకోస, ఆహార నాళం కలిసి పోయింది. గుండెకు రంధ్రం పడి ఒకే కిడ్నీతో బాధపడుతున్నాడు. దీంతో తల్లిదండ్రులు చిన్నారిని బోడుప్పల్‌లోని అంకుర దవాఖానకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించగా ఆపరేషన్ చేయాలని చెప్పారు. ఇందుకు రూ.7 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కొత్తపల్లి బాబు దిక్కుతోచని స్థితిలో దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆర్థిక సాయం అందించాలని వేడుకున్నారు. చిన్నారి ప్రాణాలను రక్షించేందుకు దాతలు ముందుకు రావాలని ఆయనతో పాటు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

సోమేశ్వరాలయానికి రూ.30,185 ఆదాయం

పాలకుర్తి, జూలై 31: మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో పాత ఇనుప సామగ్రి ఇతర స్క్రాప్‌కు బహిరంగ వేలం ద్వారా రూ.30,185 ఆదాయం సమకూరింది. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. దేవస్థాన కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ వేలంలో స్క్రాప్ కిలోకు రూ.4 చొప్పున మండలంలోని దుబ్బతండాకు చెందిన బానోత్ రాములు దక్కించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడవటూరు ఆలయ ఈవో వంశీ, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, దేవగిరి రమేశ్, దేవగిరి అనిల్, సిబ్బంది కొత్తపల్లి వెంకటయ్య, ముంజ రాములు పాల్గొన్నారు.

సెటిల్‌మెంట్లు చేస్తే పీడీ యాక్ట్ నమోదు : డీసీపీ

మాట్లాడుతున్న రాజమహేంద్రనాయక్

జనగామ, జూలై 31 (నమస్తే తెలంగాణ) : భూ సంబంధమైన సెటిల్‌మెంట్లు, పంచాయతీల్లో జోక్యం చేసుకునే రౌడీ షీటర్లపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ హెచ్చరించారు. బుధవారం స్థానిక ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ పార్థసారథి, అర్బన్ సీఐ రఘుపతి రెడ్డి, రూరల్ సీఐ సతీశ్‌తో కలిసి జనగామ సబ్ డివిజన్‌లోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. క్షణికావేశంలో తొందరపాటుతో తప్పులు చేయొద్దని, ఏ సమస్య వచ్చినా పోలీస్‌శాఖకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకోవద్దని హెచ్చరించారు. గుడుంబా, గుట్కా, గంజాయి రవాణాపై పోలీసులకు సమాచారం ఇచ్చి మీలోని మంచి గుణాన్ని చాటుకోవాలన్నారు.

30 మంది బాల కార్మికులకు విముక్తి

జనగామ, జూలై 31 (నమస్తే తెలంగాణ) : ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం 30 మంది పిల్లలను బాల కార్మిక వ్యవస్థ నుంచి రక్షించి పాఠశాలలో చేర్పించారు. తొలుత వీరిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) బెంచ్ ముందు హాజరుపరిచి, కౌన్సెలింగ్ ఇచ్చాక తల్లిదండ్రులు, సంరక్షకులను తిరిగి కలిశారు. బృందం రక్షించిన 30 మందిలో 24 మంది వలస కూలీల పిల్లలు పాఠశాలలో చేరారు. వీరిలో 14 మంది బాలురు, 10 మంది బాలికలు ఉన్నారు. పిల్లలను రైల్వేస్టేషన్లు, పారిశ్రామిక ప్రాంతాలు, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ స్థలంతో సహా జనగామలోని వివిధ ప్రాంతాలలో గుర్తించారు. వీరిలో ఆరుగురు బాలురు బాల కార్మికులుగా బైక్ మెకానిక్ దుకాణాలు, రైస్‌మిల్లు, హార్డ్‌వేర్ దుకాణం, హోటల్, నిర్మాణ స్థలంలో పని చేస్తున్నట్లు గుర్తించారు. ఎస్సై తిరుపతి మాట్లాడుతూ బాల కార్మిక చట్టాన్ని ఉల్లంఘించే యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ కుమారస్వామి, పోలీసు అధికారులు, సిబ్బంది విద్య, లక్ష్మి, హిదయత్ ఆలీ, బాలాజీ, శ్రీనివాస్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, ఎన్జీవో సంఘాల ప్రతినిధులు ప్రణయ్ అవినాష్, రంజిత్ కుమార్, మనోజ్ కుమార్, తబస్సుమ్, విద్యా శాఖ మండల నోడల్ అధికారి రాజేందర్ ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న జడ్పీ సీ ఈవోకు సన్మానం

అనిల్‌కుమార్‌ను అధికారులు, సిబ్బంది

జనగామ, జూలై 31 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్ టీజీ ఐఆర్‌డీకి బదిలీపై వెళ్లిన జిల్లా పరిషత్ సీఈవో కన్నా అనిల్ కుమార్‌ను బుధవారం అధికారు లు, సిబ్బంది ఘనంగా సన్మానిం చారు. డిప్యూటీ సీఈవో సరిత, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

CHANGE OF NAME

★ I, VIJAYRAJ RP S/o JASRAJ JI RP (New Name), previously called RAJPUROHIT BAGRAJ (Old Name), and residing at H.No. 12-1-137, Pinnavari Street, Warangal Dist., T.S, India, and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- జనగామను మాదక ద్రవ్యరహిత జిల్లాగా మార్చాలి
- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ, జూలై 31 (నమస్తే తెలంగాణ) : యువత మత్తుకు దూరంగా ఉండాలని, జనగామను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి ఆయన మాదకద్రవ్యాల నియంత్రణ సమన్వయ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. షేక్‌రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ మాదకద్రవ్యాలను నియంత్రించేందుకు పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో ప్రతి శుక్రవారం విద్యార్థుల బ్యాగులను, వసతి గృహాల్లోని విద్యార్థుల ట్రంకు పెట్టెలను వార్డెన్లు తనిఖీ చేయాలన్నారు. టోల్ ఫ్రీ నంబర్ బోర్డులను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. మాదకద్రవ్యాలను వినియోగించిన వారి సమాచారాన్ని, వివరాలందించిన వారిని గోప్యంగా ఉంచడంతోపాటు తగిన పారితోషికం అందిస్తామని తెలిపారు. రైల్వే స్టేషన్, బస్టాండ్‌లో పనిచేసే సిబ్బంది, ఆ పరిసరాల్లో ఉండే షాపు యజమానులు, వర్కర్లతో సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని సూచించారు. కోప్టా యాక్ట్ ప్రకారం 200 మీటర్ల వరకు ఎలాంటి గుట్కా, పాన్ షాపులు ఉండకూడదన్నారు. ప్రతినెల 10న యాంటీ డ్రగ్ ర్యాలీ నిర్వహించి, సమావేశం ఏర్పా టు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈవో రాము, డీఏవో వినోద్ కుమార్, డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్, ఎక్సైజ్ సీఐ ప్రభావతి, డీఐఈవో శ్రీనివాస్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్ పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో 2024 సంవత్సరానికి సంబంధించిన తల్లిపాల వారోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

బచ్చన్నపేట, జూలై 31 : మండలంలోని ఆయా గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం పంచాయతీ కార్యదర్శులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. పిల్లల హాజరు శాతం, పౌష్టికాహారం పంపిణీ, గర్భిణులు, బాలింతల సంఖ్య వివరాలు తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని కోరారు.

మృతురాలి కుటంబానికి చేయూత

బచ్చన్నపేట, జూలై 31 : మండలంలోని చిన్న రామన్‌చర్లకు చెందిన రామగళ్ల ఎల్లమ్మ ఇటీవల మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న మాజీ సర్పంచ్ కలీల్‌ఆజాం బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దాసరి కరుణాకర్‌రెడ్డి, వంగ మల్లారెడ్డి, చంద్రయ్య గౌడ్, వెంకటేశ్, సిద్ధులు, లక్ష్మయ్య, అంజి, మల్లయ్య, సోమేశ్వర్, కరుణాకర్, సత్తయ్య, నర్సయ్య, మహేశ్, మల్లేశం పాల్గొన్నారు.

నదిలో గల్లంతై మూడు రోజులైనా తేజస్విని అచూకీ కరువు

కూతురు కోసం అయోధ్యలో నది ఒడ్డున కుటుంబం పడిగాపులు

తేజస్విని (ఫైల్)

జనగామ, జూలై 31 (నమస్తే తెలంగాణ) : ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య సరయూ నది ఘాట్‌లో వరద ప్రమాదంలో చిక్కుకొని మూడురోజుల క్రితం గల్లంతైన జనగామకు చెందిన ఇంటర్ విద్యార్థిని తేజస్విని (17) ఆచూకీ ఇంకా లభించలేదు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లా కేంద్రానికి చెందిన ఓం సాయి ఫంక్షన్‌హాల్ యజమాని తాళ్ళపల్లి నాగరాజు కుటుంబం, ఆయన సోదరుల కుటుంబ సభ్యులు మొత్తం 15మంది రెండు రోజుల క్రితం అయోధ్య యాత్రకు వెళ్లారు. రామ మందిరం సహా స్థానికంగా ఉండే ఆలయాలను సందర్శించి పుణ్య స్నానాల కోసం సోమవారం ఉదయం 8 గంటలకు సరయూ నది లక్ష్మణ్ ఘాట్‌కు వెళ్లారు. ఐతే భారీ వర్షాల నేపథ్యంలో పైన నుండి ఒక్కసారిగా వరద నీటిని వదలడంతో ఘాట్ పైకి వరద దూసుకు వచ్చింది. దీంతో వీరిలో ఐదుగురు నీటిలో పడిపోగా నలుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. అయితే వరద ప్రవాహానికి జనగామలోని ఏబీవీ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న నాగరాజు కుమార్తె తాళ్లపల్లి తేజస్విని మాత్రం వరద నీటిలో కొట్టుకుపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. స్థానిక రెస్క్యూ బృందాలు మూడురోజులుగా నిర్వారిమంగా వెతికినా బుధవారం రాత్రి వరకు కూడా యువతి ఆచూకీ లభ్యం కాలేదని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు విలపిస్తూ తెలిపారు. తమ బిడ్డ ఎక్కడో ఒక దగ్గర ఒడ్డుకు చేరి బతికి తమ వద్దకు వస్తుందని నమ్మకంతో యాత్రకు వెళ్లిన 15మంది కుటుంబ సభ్యులు ప్రమాద సంఘటన జరిగిన ప్రాంతంలో కళ్లల్లో వత్తులు వేసుకొని పడిగాపులు కాస్తున్నారు. గల్లంతైన బాలిక తండ్రి తాళ్లపల్లి నాగరాజు సహా బాధిత కుటుంబాలతో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోన్‌లో పరామర్శించి తక్షణమే గాలింపు చర్యలు చేపట్టి సహాయం చేయాలని ఉత్తరప్రదేశ్ అధికారులను కోరారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

వనమహోత్సవంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

పాలకుర్తిలో జరిగిన వనమహోత్సవంలో పింకేశ్‌కుమార్

తమ్మడపల్లి(జీ)లో మొక్క నాటుతున్న హరిప్రసాద్

పాలకుర్తి రూరల్, జూలై 31: మండల కేంద్రంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ఆకుపచ్చ పాలకుర్తిగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ ఫర్మర్ పింకేశ్‌కుమార్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లో మొక్కలు నాటే బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. ఆనంతరం వావిలాల ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట అదనపు డీఆర్‌డీవో చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రవికుమార్, ఏపీవో అంబాల మంజుల, ఏపీఎం పిట్టల నరేందర్, పోతుగంటి నర్సయ్య, ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డీవీఆర్ శర్మ, అనిల్ శర్మ, లక్ష్మన్న శర్మ, పంచాయతీ కార్యదర్శులు రమ్య, శిరీష, మంజుల పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండల కేంద్రంతో పాటు ఏడునూతుల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యాక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండలంలోని తమ్మడపల్లి(జీ)లో బుధవారం వన మహోత్సవం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి హరిప్రసాద్ మొక్కలు నాటి నీళ్లు పోశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజమౌళి, పంచాయతీ కార్యదర్శి హరీశ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మారపల్లి ప్రభాకర్, ఏఎన్ఎం, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా రఘురామకృష్ణ సేవలు మరువలేనివి

రఘురామకృష్ణకు వీడ్కోలు పలుకుతున్న ఉద్యోగులు

బచ్చన్నపేట, జూలై 31 : ఎంపీవోగా, ఎంపీడీవోగా మండలానికి రఘురామకృష్ణ అందించిన సేవలు మరువలేనివని పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కొనియాడారు. ఇక్కడి నుంచి లింగాలఘనపురం ఎంపీడీవోగా బదిలీపై వెళ్తున్న రఘురామకృష్ణకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఆనంతరం పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు ప్రశాంత్, భాను, రాజశేఖర్, రాధాకృష్ణ, తేలుకంటి మురళి మాట్లాడుతూ రఘురామకృష్ణ అందరికీ సహకారం అందిస్తూ అభివృద్ధి పనులు పర్యవేక్షించారన్నారు. పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లకు రికార్డుల నిర్వహణపై అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, ఫీల్డు అసిస్టెంట్లు, ప్రశాంత్ ఆచార్య, భాను, రాజశేఖర్, తేలుకంటి మురళి, రాధాకృష్ణ, రాజశేఖర్, శ్రీనివాస్, మధు, కరుణాకర్, ప్రశాంత్, మోకు కవిత, బృంగి రూపాచైతన్య, సౌజన్య, కిరణ్, సతీశ్‌రెడ్డి, దేవీప్రసాద్, అనిల్‌రాజ్, ఉపేందర్, రమేశ్, వెంకటేశ్, శ్రీనివాసాచారి, నర్సింహాచారి, నరేశ్, భరత్‌కుమార్, టేకులపల్లి రాజు, గొల్లపల్లి బాబుగౌడ్, శ్రీనివాస్, నాగయ్య, శ్రీనివాస్, అశోక్, లలిత, శ్యామల, చక్రధర్, మురళీ, రాజేశ్వర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలంటూ సైబర్ మోసం..

బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు

జనగామ, జూలై 31 (నమస్తే తెలంగాణ) : జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి సైబర్ నేరగాళ్లు అధిక మొత్తంలో నగదు వసూలు చేసిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. 2024 ఫిబ్రవరి మాసంలో జనగామ డీఎంహెచ్‌వో కార్యాలయంలో స్టాఫ్ నర్సు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల కావడాన్ని ఆసరా చేసుకొని కొందరు సైబర్ మోసగాళ్లు ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి బాధితులను మోసం చేశారు. వారికి ఫోన్‌చేసి మీకు స్టాఫ్‌నర్స్ ఉద్యోగం వచ్చిందని ఫేక్ ఐడీ నుంచి ఆర్డర్ కాపీ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేశారు. ఈనెల 27న జిల్లాలోని ఓ బాధితురాలికి 9831319614 నంబర్ నుంచి ఫోన్ చేసి మీరు డీఎంహెచ్‌వో జనగామ స్టాఫ్‌నర్స్ ఉద్యోగానికి ఎంపికయ్యారని చెప్పారు. jangaon.telangana. gov.in@gmail.com అనే ఫేక్ ఐడీ నుంచి ఆర్డర్ కాపీ మెయిల్ చేశారు. రెండు రోజుల తర్వాత ఇంటర్వ్యూ ఉంటుందని కూడా మోసగాళ్లు నమ్మ బలికి రూ.75 వేలను బాధితురాలి నుంచి ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. జూలై 29న డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఇంటర్వ్యూ కోసం బాధితురాలు వెళ్లగా ఈ ఆర్డర్‌తో మాకేం సంబంధం లేదని అధికారులు చెప్పడంతో మోసం బయపడింది. దీనిపై బాధిత మహిళా సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేయడంతో జనగామ డీసీపీ ఆదేశాల మేరకు జనగామ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఇలా మోసపోయిన బాధితులు జనగామ జిల్లాలో పదుల సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తున్నది. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని డీసీపీ రాజ మహేంద్ర నాయక్ సూచించారు.

ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

జనగామలో ఆకస్మిక తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

జనగామ, జూలై 31 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రం సహా పలు మండలాల్లోని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఎరువులు, పురుగుమందుల అమ్మకాలపై వ్యవసాయశాఖ అధికారులు బుధవారం సా యంత్రం తనిఖీలు నిర్వహించారు. రైతులకు సమస్యలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా ప్రతి బుధవారం తనిఖీలను నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని సుదర్శన్ పెర్టిలైజర్స్, దేవరుప్పుల మండలం గోల్కొండ, రామాంజనేయ ఫర్టిలైజర్స్, తరిగొప్పులలోని శ్రీరామ ఫర్టిలైజర్స్, రఘునాథపల్లిలోని శ్రీరాజరాజేశ్వర ఫర్టిలైజర్స్‌లో వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గ్రౌండ్ స్టాక్, ఈ - పాస్ సేల్స్‌ను పర్యవేక్షించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్ రఘునాథపల్లిలోని సిరి ఫర్టీలైజర్స్‌లో తనిఖీ నిర్వహించి రికార్డులను, స్టాక్ నిల్వలను పరిశీలించారు.

సీత్లాభవానీ వేడుకలు

చిల్పూరు, జూలై 31 : మండలంలోని ఫతేపూర్‌లో సీత్లాభవానీ మాత వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మాజీ సర్పంచ్ రూప్లానాయక్ ఆధ్వర్యంలో తండాలోని మహిళలు అమ్మవారికి పూజలు చేశారు. రూప్లానాయక్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు పండాలని పూజలు చేశామన్నారు. ఉమ్లానాయక్, వినయ్‌కుమార్, మోతీలాల్ పాల్గొన్నారు.

వేడుకల్లో గిరిజన మహిళలు

పౌర హక్కులపై

అవగాహన కలిగి ఉండాలి

స్టేషన్ ఘన్‌పూర్/బచ్చన్నపేట/ దేవరుప్పుల/ తరిగొప్పుల జూలై 31 : రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ పౌరుల హక్కులకు భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో సీఐ ముస్కు రాజు, ఆర్ఐ రవీందర్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, డాక్టర్ జనార్ధన్ పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలం కొడవటూరులో జరిగిన సదస్సులో తహసీల్దార్ విశాలాక్షి మాట్లాడగా పంచాయతీ కార్యదర్శి బృంగి రూపాచైతన్య, ఆర్ఐ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెంలో తహసీల్దార్ హుస్సేన్ రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్, ఆర్ఐలు రాజు, ఆంధ్రయ్య, కానిస్టేబుల్ యాకూబ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై

అప్రమత్తంగా ఉండాలి : ఏసీపీ

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 31 : సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరాలు పెరిగిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ భీంశర్మ సూచించారు. బుధవారం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని ముదిరాజ్ కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను గుర్తించినట్లు భీంశర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో వివిధ బ్యాంకుల లోగోలతో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోమ్మని నమ్మబలికి మోసాలు చేస్తున్నారని వివరించారు. మైనర్‌లకు వాహనాలు ఇవ్వొద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ ముస్కు రాజు, జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సైలు వినయ్‌కుమార్, నరేశ్, రాజు పాల్గొన్నారు. తరిగొప్పుల మండలం బొంతగట్టు నాగారంలో తహసీల్దార్ నాగేశ్వరాచారి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్‌వైజర్ వసంత, ఆర్ఐ రవీందర్, ఏఈవో ప్రశాంత్, కార్యదర్శి రాజు, వైద్యాధికారి కల్యాణి పాల్గొన్నారు.

పాము కాటుతో పాడి గేదె మృతి

తరిగొప్పుల, జూలై 31: మండల కేంద్రానికి చెందిన చెన్నూరి సుధాకర్‌కు చెందిన పాడి గేదెను బుధవారం పాము కాటు వేయడంతో మృత్యువాతపడింది. దీంతో రూ.60 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. దీంతో కుటుంబంలో ఆర్థికంగా ఇబ్బంది నెలకొందన్నాడు. ప్రభుత్వం అదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

రఘునాథపల్లి, జూలై 31: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు బోధించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్ సూచించారు. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ప్రోగ్రాంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ ఉపాధ్యాయుల శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు సలహాలు, సూచనలు అందించారు. కాంప్లెక్స్ సీఆర్‌పీ కనకయ్య పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి అందరూ సహకరించాలి

లింగాలఘనపురం, జూలై 31 : ఏనెబావి గ్రామానికి వెళ్లే రహదారి నిర్మాణానికి అందరూ సహకరించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాష అన్నారు. మండలంలోని ఏనెబావికి నిర్మిస్తున్న బైపాస్ రోడ్డును బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏనెబావిలో టెక్స్‌టైల్స్ పార్కును ఏర్పాటు చేస్తున్నందున భారీ వాహనాలు వెళ్లేందుకు 700 మీటర్ల బైపాస్ రోడ్డును వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆరుగురు రైతులకు చెందిన 3.20 ఎకరాల భూమిని ఇవ్వాల్సి ఉందని, వీరికి ఎకరాకు రూ.14 లక్షల చొప్పున పరిహారాన్ని చెల్లిస్తున్నామన్నారు. కాగా టెక్స్‌టైల్స్ పార్కులో భూమి కావాలని నిర్వాసితులు కోరగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తానని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు మాణిక్యపురంలోని అంగన్‌వా